క్లుప్తంగా

ఇసుక రీచ్‌లో తనిఖీ



ఇసుక రీచ్‌ను తనిఖీ చేస్తున్న అధికారులు

సోమశిల: మండలంలోని పడమటి ఖమ్మంపాడు ఇసుక రీచ్‌ను ఆదివారం తహసీల్దార్ నరసింహారావు, జిల్లా మైనింగ్ అధికారులు, సెబ్ అధికారులు తనిఖీ చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు రీచ్‌ని పరిశీలించారు. ఎన్నికల నియమావళి మేరకు రీచ్‌లో ఇసుక సరఫరాను నిలిపివేయనున్నట్లు తెలిపారు. అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనింగ్ డీడీ శ్రీనివాసరావు, ఎస్సై కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

శిలాఫలకం ధ్వంసం



దర్గా వద్ద శిలాఫలకాన్ని ధ్వంసం చేసిన దుండగులు

అల్లూరు: స్థానిక కోనేటి సెంటర్‌లో ఉన్న దాదా–దాదీ దర్గా వద్ద ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని గుర్తు తెలియని దుండగులు ధ్వంసం చేసిన ఘటన ఆదివారం వెలుగు చూసింది. ఇటీవలే దర్గాని విరాళాలతో పునర్నిర్మాణం చేపట్టారు. దాతలు వివరాలను శిలాఫలకంపై వేయడం జరిగిందని, గుర్తుతెలియని దుండగులు ఆ శిలాఫలకాన్ని ధ్వంసం చేశారన్నారు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేశారు.

గిరిజనులకు క్యారేజీ బాక్సుల పంపిణీ



స్టీల్ క్యారేజీ బాక్స్‌లు అందజేస్తున్న హ్యాపీ సేవా సంస్థ నిర్వాహకులు

కావలి: పట్టణంలోని బుడమగుంట గిరిజనులకు హ్యాపీ సేవా సంస్థ ఆదివారం స్టీల్ క్యారేజ్ బాక్స్‌లు పంపిణీ చేసింది. ఈ సందర్భంగా అన్నసంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు. హ్యాపీ సేవా సంస్థ అధ్యక్షుడు సయ్యద్ ఘనీబాషా మాట్లాడుతూ తన చిన్ననాటి స్నేహితులు తటవర్తి హజరత్, దొరబాబు సహకారంతో నిరుపేదలకు చేయూత ఇవ్వడం ఎంతో సంతోషంగా ఉందని చెప్పారు.

ముమ్మరంగా ఇంటింటి ప్రచారం



కలిగిరి: కుమ్మరకొండూరులో ప్రచారం నిర్వహిస్తున్న స్థానిక నాయకులు

కలిగిరి: మండలంలోని కుమ్మరకొండూరు పంచాయతీలో నెల్లూరు ఎంపీ అభ్యర్థి వీ విజయసాయిరెడ్డి, ఉదయగిరి ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి విజయం కోసం స్థానిక వైఎస్సార్‌సీపీ నేతలు నోటి జనార్దన్ రెడ్డి, వీరంరెడ్డి మాల్యాద్రిరెడ్డి, బంక ప్రసాద్, మాలకొండారెడ్డి, మాధవరెడ్డి, మహేష్ తదితరులు ఆదివారం ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. నాగసముద్రంలో ఉప సర్పంచ్ అక్కెం హజరత్‌రెడ్డి, చలమారెడ్డి, నారాయణ తదితరులు ముమ్మరంగా ప్రచారం చేశారు.

డీఆర్ గొప్ప దార్శనికుడు



వృద్ధులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్న సమితి నిర్వాహకులు

కావలి: దొడ్ల రామచంద్రారెడ్డి (డీఆర్) విశ్వోదయ సేవా సమితి ఆధ్వర్యంలో కావలి వెంగళరావునగర్‌లోని కార్యాలయంలో ఆదివారం 70 మంది నిరుపేద వృద్ధులకు బియ్యం, నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ప్రముఖ సీనియర్ వైద్యులు శాంతకుమారి, కృష్ణమూర్తి మాట్లాడుతూ డీఆర్ గొప్ప దార్శనికుడని, ఈ సమాజానికి చేసిన సేవలు అమూల్యమన్నారు. వారి మార్గంలో కళాశాలలు, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఆయన కుమారులు వినయకుమార్ రెడ్డి, విద్యాధరకుమార్ రెడ్డిలకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వోదయ రెక్టార్‌దొడ్ల వినయకుమార్ రెడ్డి , సేవా సమితి డైరెక్టర్ కూనం తాతిరెడ్డి, సభ్యులు నల్లూరు రామకృష్ణ, సతీష్‌సింగ్ పాల్గొన్నారు.

కావలిని కబళించే వ్యూహం

ఇదే ఎజెండాగా టీడీపీ కుట్ర రాజకీయాలు

- నేరచరితులు, రౌడీషీటర్స్‌ను ప్రోత్సహిస్తున్న 'కావ్య'
- వైఎస్సార్‌సీపీ ఐదేళ్లలో పోర్టులు, హార్బర్, పరిశ్రమలతో కనకపట్నంగా అభివృద్ధి
- టీడీపీ పాలనలో కావలికి ఏం చేశారని నిలదీస్తున్న ప్రజలు

టీడీపీ కావలి అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి పోకడలు ప్రజలకు వెగటు పుట్టిస్తున్నాయి. నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమంపై టీడీపీ అభ్యర్థికి ఎలాంటి స్పష్టత లేదు. ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డిపై వ్యక్తిగత దూషణలతో వివాదాస్పద రాజకీయాలకు తెర తీశాడు. నేర చరితులను పార్టీలోకి ఆహ్వానించి, వారిని అడ్డంపెట్టుకుని రాజకీయాలు నెరుపుతున్నాడు. గతంలో ఐదేళ్లు అధికారంలో ఉన్న టీడీపీ కావలి నియోజకవర్గానికి చేసిన అభివృద్ధి ఏమీ లేదు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన ఐదేళ్లలోనే ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి పోర్టులు, హార్బర్, ప్రతిపాదిన పరిశ్రమలతో కావలి స్వరూపాన్ని మార్చేశారు. కావ్య తాను అధికారంలోకి వస్తే వీటి పేరుతో కావలిని కబళించే వ్యూహం పన్నినట్లు రాజకీయ వర్గాల్లో హాట్‌టాపిక్‌గా మారింది.



కావలి : టీడీపీ ఎన్నికల ప్రచారం పూర్తిగా రెచ్చగొట్టే ధోరణితో సాగుతోంది. టీడీపీ అభ్యర్థి కావ్య.. తనను గెలిపిస్తే.. కావలికి ఏమి చేస్తానో చెప్పకుండా కేవలం ఎమ్మెల్యేపై వ్యక్తిగత దూషణలతో చేస్తున్న ప్రచారంతో ఆ పార్టీ శ్రేణులే ఛీదరించుకుంటున్నాయి. 14 అధికారంలో ఉండీ కావలి అభివృద్ధి ఎలాంటి చర్యలు చేపట్టని టీడీపీ.. ఇప్పుడు జరుగుతున్న అభివృద్ధిని కబళించే వ్యూహంగానే కనిపిస్తుందని ప్రజలు, రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. కావ్య రహస్య ఎజెండా వేరని మేధావులు చర్చించుకుంటున్నారు. అధికారంలో లేకుండానే క్వారీలతో మైనింగ్ మాఫియా ఎదిగిన కావ్య.. ఇప్పుడు రూ.కోట్లు పెట్టి టికెట్ తెచ్చుకోవడం వెనుక భారీ వ్యూహమే ఉందంటున్నారు.

టీడీపీ పాలనలో..

జిల్లా కేంద్రం నెల్లూరు తర్వాత అంతటి ప్రాబల్యం కావలి దశాబ్దాలుగా పారిశ్రామికంగా అభివృద్ధికి నోచుకోలేదు. టీడీపీ 14 ఏళ్లు అధికారంలో ఉన్నా.. దివంగత సీఎం వైఎస్సార్ హయాంలో బీజాలు పడిన ఎయిర్‌పోర్టు, జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌ను సైతం టీడీపీ నేతలు ఛిదిమేశారు. ఎయిర్‌పోర్టు భూములను కొల్లగొట్టి ఆ ప్రాజెక్ట్ వెనక్కి పోయేలా చేశారు. ఫిషింగ్ హార్బర్ భూముల విషయంలోనూ అంతే. హార్బర్ కోసం సేకరించిన భూముల్లో టీడీపీ నేతలు రొయ్యల చెరువులు వేసి నిర్మాణాన్ని అడ్డుకున్నారు. ఎన్నికలకు నెల రోజుల ముందు హడావుడిగా రూపాయి నిధులు కేటాయించకుండా.. విధి విధానాల జీఓలు లేకుండా శంకుస్థాపన షో చేశారు.

ఐదేళ్లలో కనకపట్నంగా..

వస్త్ర వ్యాపారంతో ఏటా రూ.కోట్ల టర్నోవర్ సాధిస్తున్న కావలి అభివృద్ధికి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బీజాలు పడ్డాయి. ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి పుట్టిన ఊరిపై ఉన్న మమకారంతో పాటు కావలి అభివృద్ధి, నిరుద్యోగ సమస్య రూపుమాపాలనే దూరదృష్టితో రాష్ట్రంలో ఏ నియోజకవర్గంలో లేని విధంగా కావలిని ఉపాధి కేంద్రంగా మార్పు చేసేందుకు తపించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వెంటపడి కావలి ప్రజల కలగా మిగిలిన రామాయపట్నం పోర్టు, ఫిషింగ్ హార్బర్, దామవరం ఎయిర్‌పోర్టు, కోస్టల్ పారిశ్రామిక కారిడార్ అభివృద్ధికి చర్యలు చేపట్టారు. ఇప్పటికే పోర్టు, హార్బర్ నిర్మాణాలు పూర్తి కాగా ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయి. ఎయిర్‌పోర్టు, ప్రతిపాదిత పారిశ్రామిక కారిడార్‌తో యువతకు స్థానికంగానే మంచి ఉద్యోగాలు, భూములకు భారీగా పెరగనున్న ధరలు, మంచి మంచి విద్య, వాణిజ్య సంస్థలతో కావలి రూపురేఖలే సమూలంగా మారనున్నాయి. ఇలా కావలిని వర్ధించిన విస్తరిలా ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి తయారు చేయడం వాస్తవం. కేవలం కావలిని మోడల్ నియోజకవర్గంగా చేయాలనే లక్ష్యంతోనే పదేళ్లుగా శ్రమిస్తున్నాడు. ఆయన కృషి ఫలించి కావలి కనకపట్టణంగా మారబోతుంది. రానున్న ఐదేళ్లు మరింత ప్రగతి చేయాలనే లక్ష్యంతో ప్రతాప్‌రెడ్డి ముందుకు సాగుతున్నారు.

కబ్జా చేసే కుట్ర

రానున్న ఐదేళ్లలో జరుగుతున్న ప్రగతిని ముందుగానే పసిగట్టిన కావ్య టీడీపీ అధిష్టానం నుంచి కావలి టికెట్‌ను రూ.కోట్లు పెట్టి తెచ్చుకున్నాడనే ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే క్వారీలు, కంకర క్రషర్లతో జలదంకి మండలాన్ని గుల్లగుల్ల చేశాడని, కావలి ప్రగతిని కూడా కబ్జా చేసేందుకు, వేల కోట్ల సంపాదనే లక్ష్యంగా సిద్ధమవుతున్నాడనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. రానున్న ఎన్నికల్లో ఎలాగైనా గెలిచి ఇండస్ట్రీలు, పోర్టు, హార్బర్లు, రియల్ ఎస్టేట్‌ను తన గుప్పెట్లో పెట్టుకునేందుకు పావులు కదుపుతున్నాడనే ప్రచారం లేకపోలేదు. అందులో భాగంగానే క్రిమినల్స్‌ని, నేరచరిత్ర ఉన్న వారిని, రౌడీషీటర్లను ముందుగానే తన పార్టీలో చేర్చుకుంటున్నాడని టీడీపీ నేతలే దూరమవుతున్నారు. మద్యం ఏరులై పారించడం, కవ్వింపు చర్యలతో గొడవలు దిగుతుండటమే కూడా ఇందులో భాగమే అనే రాజకీయ వర్గాల్లో చర్చలు జరుగుతున్నాయి.

వైఎస్సార్‌సీపీ ప్రాంతీయ కార్యాలయం ప్రారంభం



ప్రాంతీయ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న రాజగోపాల్‌రెడ్డి

ఉదయగిరి: ఉదయగిరి పంచాయతీ బస్టాండ్ సమీపంలో ఆదివారం ఉదయగిరి ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని వైఎస్సార్‌సీపీ నేతలు, కార్యకర్తల సౌకర్యార్థం ఈ కార్యాలయాన్ని ప్రారంభించినట్లు చెప్పారు. వచ్చే ఎన్నికల్లో ప్రతి కార్యకర్త వైఎస్సార్‌సీపీ గెలుపే ధ్యేయంగా పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు జి.ఓబుల్‌రెడ్డి, జెడ్పీటీసీ మోది రామాంజనేయులు, ఎంపీటీసీ తిరుపతి, ఉప సర్పంచ్ ముర్తుజాహుస్సేన్, మాజీ సొసైటీ అధ్యక్షుడు మూలె వినయ్‌రెడ్డి, జిల్లా వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ గడియాల్చి ఎస్థాని, స్థానిక నేతలు పాల్గొన్నారు.

ఘనంగా మట్టల ఆదివారం



అనంతసాగరంలో మట్టలతో ర్యాలీ నిర్వహిస్తున్న చిన్నారులు

సోమశిల: అనంతసాగరంలోని సెంటీనరి తెలుగు బాప్టిస్ట్ సంఘంలో పాస్టర్ రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా మట్టల ఉత్సవం జరిగింది. చిన్నారులు ఈత మట్టలు చేత పట్టి సువార్తా సందేశాలు వినిపిస్తూ అనంతసాగరం వీధుల్లో ర్యాలీ నిర్వహించారు.

విజయసాయిరెడ్డితో ఉదయగిరి నేతల భేటీ



విజయసాయిరెడ్డిని కలిసిన ఉదయగిరి నేతలు

ఉదయగిరి: నెల్లూరు ఎంపీ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి వేణుంబాక విజయసాయిరెడ్డిని ఆదివారం ఉదయగిరి నేతలు పలువురు నెల్లూరులోని ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఉదయగిరిలోని వైఎస్సార్‌సీపీ పరిస్థితి, త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో నియోజకవర్గంలో పార్టీకి వచ్చే మెజార్టీ, ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, పరిణామాలను అడిగి తెలుసుకున్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఉదయగిరి వైఎస్సార్‌సీపీ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డికి, తనకు నియోజకవర్గంలో మంచి మెజార్టీ వచ్చే విధంగా ప్రతి నాయకుడు కష్టించి పనిచేయాలని కోరారు. భవిష్యత్‌లో ఉదయగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి పరంగా ముందుకు తీసుకెళ్లేందుకు తాను పూర్తి స్థాయిలో కృషి చేస్తానని చెప్పారు. విజయసాయిరెడ్డిని కలిసిన వారిలో సీతారామపురం మాజీ జెడ్పీటీసీ దుగ్గిరెడ్డి గురవారెడ్డి, ఉదయగిరి మండలం గండిపాళెం మాజీ ఎంపీటీసీ పాముల రమణయ్య తదితరులున్నారు.

మా ఆత్మ గౌరవాన్ని కాపాడిన జగనన్నకే మద్దతు

- నూర్‌బాషా దూదేకుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు షేక్ బాజీ



వైఎస్సార్‌సీపీలో చేరిన నూర్‌బాషా సంఘ నేతలు

కావలి: టీడీపీ ప్రభుత్వంలో నూర్‌బాషా దూదేకుల సామాజిక వర్గీయులు అనేక అవమానాలకు గురయ్యారని, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కాగానే రాష్ట్రంలోని నూర్‌బాషా దూదేకుల ఆత్మగౌరవాన్ని కాపాడే చర్యలు తీసుకున్నారని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు షేక్ బాజీ చెప్పారు. పట్టణంలోని నూర్‌భాషా దూదేకుల సంఘం నాయకులు సమీర్ రఫీ, పర్వీన్ షరీఫ్, రఫీ, మస్తాన్‌బాషా టీడీపీని వీడి ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి సమక్షంలో ఆదివారం వైఎస్సార్‌సీపీలో చేరారు. స్థానిక ఎమ్మెల్యే నివాసంలో జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న నూర్‌భాషా దూదేకుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు షేక్ బాజీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్ని కులాలు, మతాలపై గౌరవ భావంతో ఉన్న నాయకుడన్నారు. ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి సౌమ్యుడని, కర్ణాటకలో వ్యాపారాలను వదులుకుని సొంతూరు ప్రజలకు సేవ చేయాలనే గొప్ప లక్ష్యంతో రాజకీయాల్లోకి వచ్చారన్నారు. అలాంటి మంచి సంకల్పం ఉన్న ప్రతాప్‌కుమార్ రెడ్డికి కులాలు, మతాలకు అతీతంగా ప్రజలు మద్దతు ఇచ్చి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నేతలు వీఎంఎస్‌ఆర్ బాలి, అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ ముస్లిం మైనార్టీ నేత వైఎస్సార్‌సీపీలో చేరిక



ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డిని సత్కరిస్తున్న ఇమ్రాన్, కుటుంబ సభ్యులు

కావలి: పట్టణంలోని ఇందిరానగర్, వెంగళరావునగర్ ప్రాంతాల్లో టీడీపీ కీలక ముస్లిం మైనార్టీ నేత షేక్ ఇమ్రాన్ తన కుటుంబ సభ్యులతో కలిసి ఆదివారం ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. ఎమ్మెల్యే వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఇమ్రాన్ మాట్లాడుతూ కావలిలో టీడీపీకి ప్రజల్లో విలువ లేదన్నారు. చంద్రబాబు టీడీపీని తీసుకెళ్లి బీజేపీకి తాకట్టు పెట్టడంతో తన కుటుంబం తీవ్ర మనో వ్యధకు గురైందని చెప్పారు. ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో కావలి నియోజకవర్గం ప్రశాంతంగా ఉందన్నారు. కావలి బాగుకోరుకునే ప్రతి ఒక్కరూ ఆయనకు అండగా ఉండి మద్దతు ఇవ్వాలన్నారు. రాబోయే రోజుల్లో కావలి పట్టణంలోని ముస్లింలను వైఎస్సార్‌సీపీలో చేర్చి, ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించడానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి గంధం ప్రసన్నాంజనేయులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవ ఏర్పాట్లపై భక్తుల మండిపాటు

బిట్రగుంట: ప్రసిద్ధ కొండబిట్రగుంట బిలకూట క్షేత్రంలో కొలువైన ప్రసన్న వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవ ఏర్పాట్లలో లోపాలపై భక్తులు తీవ్రస్థాయిలో మండి పడుతున్నారు. ఎన్నికల కోడ్ నేపథ్యంలో ఉత్సవ ఏర్పాట్ల విషయంలో ప్రజాప్రతినిధులు జోక్యం చేసుకోకపోవడంతో దేవదాయశాఖ అధికారులు నామమాత్రంగా ఏర్పాట్లు చేశారనే విమర్శలు వినిపిస్తున్నాయి. రెండో తిరుమలగా ప్రసిద్ధి చెందిన బిలకూట క్షేత్రం ఉత్సవాలకు తగిన ప్రచారం కల్పించడంలో, లక్షలాదిగా తరలివచ్చే భక్తులకు కనీస వసతులు కల్పించడంలో అధికారులు విఫలమయ్యారని భక్తులు దుమ్మెత్తి పోస్తున్నారు. భక్తుల కోసం కనీసం తాత్కాలిక మరుగుదొడ్లు, స్నానపు గదులు కూడా ఏర్పాటు చేయకపోవడంతో మహిళలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఏటా పెద్ద సంఖ్యలో స్నానపు గదులు, తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేసేవారు, ఈ దఫా అటువంటి ఏర్పాట్లేవీ చేయకపోవడంతో మహిళలు అవస్థలు వర్ణనాతీతంగా మారాయి. కళ్యాణోత్సవం సందర్భంగా ఏటా పెద్ద పెద్ద ఎల్‌ఈడీ తెరల ద్వారా భక్తులకు స్వామి వారి కళ్యాణోత్సవాన్ని తిలకించే భాగ్యం కల్పించేవారు. ఈ దఫా ఎల్‌ఈడీ తెరల ద్వారా ప్రత్యక్ష ప్రసారానికి ఎటువంటి ఏర్పాట్లు చేయకపోవడంతో కేవలం ముందు వైపున కూర్చున్న వారికి మాత్రమే కళ్యాణోత్సవాన్ని తిలకించే అవకాశం లభించింది. సరిపడా ఫ్యాన్లు కూడా ఏర్పాటు చేయకపోవడంతో కళ్యాణోత్సవానికి హాజరైన భక్తులు ఉక్కపోతతో ఉడికిపోయారు. కనీసం తాగునీటి వసతి కూడా కల్పించకపోవడంతో భక్తులు దాహంతో అల్లాడిపోయారు. ఒక వైపు బిలకూట క్షేత్రాన్ని జిల్లాకే తలమానికంగా తీర్చిదిద్దేలా భారీ స్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తుంటే, మరో వైపు ఉత్సవాల విశిష్టతను, ప్రాధాన్యతను తగ్గించేలా, భక్తుల మనోభావాలు దెబ్బతినేలా ఆలయ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

లోకసాని మృతదేహానికి ఘన నివాళి



భాస్కర్ కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న రాజగోపాల్‌రెడ్డి

వింజమూరు(ఉదయగిరి): మండలంలోని చాకలికొండ ఎస్సీ కాలనీలో ఆదివారం అనారోగ్యంతో మృతి చెందిన వైఎస్సార్‌సీపీ నేత లోకసాని భాస్కర్ మృతదేహానికి ఉదయగిరి ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి నివాళులర్పించారు. ఆయన మృతికి ప్రగాఢ సంతాపం తెలియజేశారు. అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడి వారిలో ధైర్యాన్ని నింపారు. ఆయనతో పాటు స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులున్నారు.

సంక్షేమ ప్రభుత్వాన్ని గెలిపించండి

- మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్‌రెడ్డి



మాట్లాడుతున్న మాజీ ఎంపీ రాజమోహన్‌రెడ్డి

మర్రిపాడు: రాష్ట్ర ప్రజలందరి అభ్యున్నతే ధ్యేయంగా ప్రతి ఒక్కరి భవిష్యత్ కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని, రానున్న ఎన్నికల్లో ప్రజలంతా ఆయన్ను మళ్లీ ఆశీర్వదించాలని నెల్లూరు మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్‌రెడ్డి కోరారు. ఆదివారం సాయంత్రం మండలంలోని కంపసముద్రంలో ప్రజలతో కలిసి రచ్చబండ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి అనేక సాగునీటి ప్రాజెక్ట్‌లకు శ్రీకారం చుట్టారని, ప్రస్తుతం ఆయన తనయుడు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వాటన్నింటిని పూర్తి చేస్తున్నారన్నారు. దివంగత మంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డి చిరకాల స్వప్నం హైలెవల్ కెనాల్ పూర్తి చేసి మండలానికి అంకితం చేస్తామన్నారు. వచ్చే మూడేళ్లలో మర్రిపాడు మండలానికి సోమశిల హైలెవల్ కెనాల్ ద్వారా నీరందించి మెట్ట భూములను సాగు భూములుగా చేసి ప్రతి ఎకరాను సాగులోకి తెస్తామన్నారు. మేకపాటి విక్రమ్‌రెడ్డిని మరోసారి గెలిపించాలని కోరారు. మండలంలోని ప్రతి పంచాయతీలో ప్రతి గడప తొక్కి సమస్యలు తెలుసుకుని ఆ సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు చేపట్టారన్నారు. మర్రిపాడు మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు ముందుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మండల కన్వీనర్ బి సుబ్బారెడ్డి, శ్రీధర్‌రెడ్డి, నరాసారెడ్డి డి.కృష్ణారెడ్డి, బూదవాడ సొసైటీ చైర్మన్ నారపరెడ్డి సుబ్బరామిరెడ్డి పాల్గొన్నారు.

పేదలకు సంక్షేమం, రాజ్యాధికారం జగన్‌తోనే సాధ్యం

- వైఎస్సార్‌సీపీ నేతలు



గ్రామాల్లో ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు

కావలి: పేదలకు ఆర్థికంగా అండగా ఉండే సంక్షేమ పథకాలు ఇంటి వద్దకే చేరడానికి, పేదలకు రాజ్యాధికారం దక్కాలంటే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని కావలి ఏఎంసీ మాజీ డైరెక్టర్ కాటా శ్రీనివాసులురెడ్డి, సర్పంచ్ ఉడా బ్రహ్మనందం, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు కందుల శ్రీనివాసులు అన్నారు. మండలంలోని ఆముదాలదిన్నె పంచాయతీలోని గ్రామాలు, దళితుల కాలనీల్లో ఆదివారం వైఎస్సార్‌సీపీ తరఫున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రజలను కలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధనిక, పేద అనే తేడా లేకుండా ప్రజలందరినీ సోదర భావంతో అక్కున చేర్చుకుని మాట్లాడే సౌమ్యుడైన రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని గుర్తుచేశారు. రామాయపట్నం పోర్టు, జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ నిర్మాణం జరిగిందంటే ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి కృషి వల్లనే సాధ్యమైందన్నారు. కావలి పట్టణానికి ఆనుకుని ఉన్న ఆముదాలదిన్నె పంచాయతీలో ఉన్న గ్రామాలు, దళితకాలనీలు మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని చెప్పారు. కరోనా సమయంలో ప్రజలకు అందుబాటులో ఉండి అన్ని రకాల అండగా ఉండి, ధైర్యాన్ని ఇచ్చిన ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిని, నెల్లూరు ఎంపీగా వేణుంబాక విజయసాయిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

మేకపాటి విజయమే ధ్యేయంగా కష్టపడాలి



ఇంటింటికి తిరిగి కరపత్రాలు అందిస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు

వరికుంటపాడు: త్వరలో జరిగే ఎన్నికల్లో ఉదయగిరి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ మ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి విజయమే ధ్యేయంగా ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలని ఆ పార్టీ నాయకులు దాసరి ఎర్ర ఓబయ్య, మండలపు తిరుపతి నాయుడు పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని తోటలచెరువుపల్లిలో 'జగనన్న భరోసా–రాజన్న గ్యారెంటీ' కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించి కరపత్రాలు అందజేశారు. వారు మాట్లాడుతూ 50 రోజులు నాయకులు కార్యకర్తలు కష్టపడి పని చేసి వైఎస్సార్‌సీపీని అధికారంలోకి తెచ్చుకుంటే మనకు మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసిన ఘనత జగన్ కే దక్కుతుందన్నారు. నిత్యం పేదల అభ్యున్నతి సంక్షేమం కోసం ఆరాటపడే సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని ఈ ఎన్నికల్లో రెండో సారి ముఖ్యమంత్రిగా చేసుకోవాలన్నారు. నెల్లూరు ఎంపీగా విజయసాయిరెడ్డిని ఉదయగిరి ఎమ్మెల్యేగా మేకపాటి రాజగోపాల్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ మాగంటి శ్రీనివాసులు, సర్పంచ్ పేర్నంపాటి పెద్ద మౌలాలి, ఎంపీటీసీ పి లక్ష్మమ్మ నాయకులు ఎం.శ్రీనివాసులు, శ్రీధర్, లక్ష్మమయ్య, రమేష్, మాధవ్, బాషా తదితరులు పాల్గొన్నారు.

కనుల పండువగా చక్రస్నానం



చక్రస్నానం ఘట్టానికి ముందు పూజలు



స్వామి వారిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి, ఉభయకర్తలు మన్నెమాల సుకుమార్‌రెడ్డి, కల్పన దంపతులు

బిట్రగుంట: ప్రసిద్ధ కొండబిట్రగుంట బిలకూట క్షేత్రంలో ప్రసన్న వేంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల చివరి ఘట్టంలో భాగంగా ఆదివారం చక్రస్నానం శాస్త్రోక్తంగా, భక్తులకు కనుల పండువగా సాగాయి. కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి చొరవతో బిలకూట క్షేత్రం వార్షిక బ్రహ్మోత్సవాల్లో చక్రస్నానం సేవను గత మూడేళ్ల నుంచి నిర్వహిస్తున్నారు. చక్రస్నానంలో భాగంగా కల్యాణ మండపం వేదికపై సుదర్శన చక్రంతో కొలువుదీరిన స్వామి వారు, ఉభయ దేవేరులకు వేద పండితులు, ఆలయ అర్చకులు వైఖానస ఆగమోక్తంగా అభిషేకాలు నిర్వహించారు. పాలు, పెరుగు, తేనే, వివిధ రకాల పండ్ల రసాలు, సుగంధ ద్రవ్యాలు, జాజి, జాపత్రి, యాలకులు, వట్టి వేర్లు, పసుపు, చందనం కలిపిన నీళ్లు, నారికేళ జలాలు, పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించే ప్రక్రియ ఆద్యంతం నేత్ర పర్వంగా సాగింది. చివరగా సహస్ర ధారతో శుద్ధి చేసి కొండ దిగువన ఉన్న కోనేరులో చక్రధారికి చక్రస్నానం చేయించారు. చక్రస్నానానికి మన్నెమాల సుకుమార్‌రెడ్డి, కల్పన దంపతులు ఉభయకర్తలుగా వ్యవహరించారు. కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

సర్వరక్షాకరం.. చక్రస్నానం

బ్రహ్మోత్సవాల్లో చక్ర స్నానానికి ప్రత్యేక ప్రాధాన్యం ఉంది. శ్రీనివాసుని పంచాయుధాల్లో మూర్తిమంతంగా, దేవతగా, ఆళ్వార్‌గా, యంత్ర రూపంగా, యంత్రాధిష్టాన దేవతగా, సాక్షాత్తు నారాయణ రూపంగా కీర్తింపబడేది సుదర్శన మొక్కటే. దుష్టులకు సుదర్శన చక్రం ఆయుధంలా కనిపిస్తే, భక్తులకు స్వామి వారి ఆభరణంలా కనిపిస్తుంది. సృష్టిక్రమం దోషదూషితం కాకుండా ఈ చక్రం కాపాడుతుందనేది యోగుల విశ్వాసం. బ్రహ్మోత్సవాల్లో అన్నీ ఉత్సవాలు ఒక ఎత్తు అయితే చక్రస్నానం మరో ఎత్తు. దీన్నే అవభృథస్నానమని కూడా పిలుస్తారు. శ్రీమన్నారయణ భేద శక్తిని తనలో ఇముడ్చుకున్న సుదర్శనచక్ర స్పర్శతో పవిత్రమైన పుణ్యజలాల్లో శిరఃస్నానం చేస్తే శుభకరమని భక్తుల విశ్వాసం.